ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధానమంత్రి బలేంద్ర షాతో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు.

2. 2011 నుండి 2023 మధ్య భారత్ లో సుమారు 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నారు.

3. ఈశాన్య ప్రాంత అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

4. భారత్ -న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ క్రికెట్ మ్యాచ్ డ్రా గా ముగిసింది.

PM - NEPAL BILATERAL

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధానమంత్రి బలేంద్ర షాతో న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. భారత్-నేపాల్ సంబంధాల పూర్తి స్థాయిని సమీక్షించి, పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. కొన్ని నూతన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, వివిధ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తృతం చేసేలా రూపొందించిన ద్వైపాక్షిక పత్రాలపై ఇరువురు నేతలు సంతకాలు చేస్తారు.అభివృద్ధి భాగస్వామ్యం, ఇంధనం, జలవిద్యుత్, రైల్వేలు, అనుసంధానత, మౌలిక

సదుపాయాలు, సాంకేతికత వంటి రంగాలలో పలు కొత్త ప్రాజెక్టులు, ఒప్పందాలకు ఈ సమావేశం వేదిక కానుంది.

NSD

INDIA NEPAL TRAIN SERVICE

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య, నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్ మధ్య కొత్తగా ప్రవేశపెడుతున్న రైలు సర్వీసును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధానమంత్రి బలేంద్ర షా ఈరోజు సంయుక్తంగా ప్రారంభించనున్నారు. న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఇరువురు నేతలు ఈ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తారు. భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన 'సరయూ-కమలా ఎక్స్‌ప్రెస్' అనే ఈ రైలు సర్వీసు, రామాయణ సంప్రదాయంతో ముడిపడి ఉన్న రెండు గమ్యస్థానాలైన - సీతామాత జన్మస్థలం జనక్‌పూర్ ధామ్, శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యల మధ్య ఒక ముఖ్యమైన రైలు అనుసంధానాన్ని నెలకొల్పుతుంది.

NSD

FM-ARTICLE

తాత్కాలిక ఉపశమనం నుంచి పేదరికాన్ని శాశ్వతంగా తొలగించే దిశగా భారత్ అడుగులు వేసిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. సామాజిక మాధ్యమంలో ఒక కథనాన్ని పంచుకుంటూ, అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కేవలం ఉపశమన చర్యలకే పరిమితం కాకుండా, ఇంటింటికీ వెళ్లి పేదల సమస్యలను నేరుగా పరిష్కరించే మార్గాన్ని తమ ప్రభుత్వం ఎంచుకుందని తెలిపారు. తద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు చేరేలా చూశామని సీతారామన్ పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో దేశంలో పేదరిక నిర్మూలన తీరుపై రాసిన ప్రత్యేక వ్యాసంలో ఆమె ఈ కీలక అంశాలను వెల్లడించారు. 2011 నుండి 2023 మధ్య భారత్ లో సుమారు 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని పేర్కొన్నారు.

NSD

GIRIRAJ TEXTILE MARKET

2030-31 నాటికి దేశ వస్త్ర మార్కెట్‌ను 350 బిలియన్ డాలర్ల స్థాయికి విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేనేత, హస్తకళలతో పాటు మొత్తం వస్త్ర పరిశ్రమ వృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలోని పుణెలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో జౌళి రంగ పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత, చేతివృత్తుల రంగాలు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI), సెంట్రల్ సిల్క్ బోర్డ్ (CSB), జనపనార పరిశ్రమ, రాష్ట్ర, ప్రాంతీయ వస్త్ర పరిశ్రమల పనితీరును సమీక్షించారు.

NSD

PM-HPV VACCINE

ఈ ఏడాదికి అర్హులైన బాలికలలో దాదాపు 87 శాతం మందికి కోటి హెచ్‌పివి వ్యాక్సిన్ డోసులను అందించడంలో కృషి చేసిన సంబంధిత వర్గాలన్నింటినీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సామాజిక మాధ్యమ పోస్టును పంచుకుంటూ, ముందస్తు ఆరోగ్య సంరక్షణ దిశగా సాగుతున్న ప్రయాణంలో ఇదొక ముఖ్యమైన మైలురాయి అని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి డోస్ బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షించి, వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించే దిశగా ఒక ముందడుగు అని ప్రధానమంత్రి అన్నారు.

NSD

AMIT SHAH

ఈశాన్య ప్రాంత అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో 5 వేల 610 కోట్ల రూపాయలకు పైగా విలువైన నాలుగు ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో, ముఖ్యంగా అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని

అన్నారు. వైబ్రెంట్ విలేజెస్ కార్యక్రమం సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిలో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మొదటగా చైనా సరిహద్దు వెంబడి ఉన్న అరుణాచల్ ప్రదేశ్ గ్రామాలలో చేపట్టారని పేర్కొన్నారు. టెలిమెడిసిన్ సౌకర్యాలు, ఏఐ ఆధారిత పోర్టబుల్ క్షయవ్యాధి స్క్రీనింగ్, డిజిటల్ ఎక్స్-రే యంత్రాలు, ఈసీజీ పరికరాలు, ఆధునిక ప్రయోగశాలలతో కూడిన మొబైల్ మెడికల్ యూనిట్లను కూడా 11 సరిహద్దు జిల్లాల్లో మోహరించినట్లు అమిత్ షా తెలిపారు.

NSD

NETHERLANDS FM VISIT

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో నెదర్లాండ్స్ విదేశాంగ మంత్రి టామ్ బెరెండ్సెన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ మాట్లాడుతూ... భారత్-నెదర్లాండ్స్ తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాయని, ఇరు దేశాలు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ముందుకు సాగేందుకు మార్గాన్ని సుగమం చేస్తుందని అన్నారు. గత రెండేళ్లలో యూరోపియన్ యూనియన్‌తో అపారమైన పురోగతితో ఈ ద్వైపాక్షిక సంబంధానికి ఒక విస్తృత నేపథ్యం ఉందని మంత్రి అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో పాటు భద్రత, రక్షణ భాగస్వామ్యం కూడా దీనికి కేంద్రబిందువని తెలిపారు.

S/B – JAISHANKAR

NSD

PM-BIRLA

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఓం బిర్లా కరుణా స్వభావం, రాజ్యాంగంపై ఆయనకున్న లోతైన అవగాహన సభ సమర్థవంతంగా పనిచేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో ఆయనకున్న నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఓం బిర్లా దీర్ఘాయుష్షుతో జీవించాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

కేంద్రమంత్రులు అమిత్ షా, ఎస్ జైశంకర్, మనోహర్ లాల్, ప్రహ్లాద్ జోషి, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘువాల్, తదితర రాజకీయ నేతలు కూడా ఓం బిర్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

NSD

IFFI GANDHI MEDAL

గోవాలో జరుగుతున్న అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవంలో ప్రతిష్టాత్మకమైన ఐసీఎఫ్‌టీ-యూనెస్కో గాంధీ పతకం కోసం ఈ ఏడాది పది చిత్రాలు పోటీ పడనున్నాయి. అహింస, సహనం, అంతర సాంస్కృతిక అవగాహన, శాంతి సంస్కృతి వంటి మహాత్మా గాంధీ ఆదర్శాలను ప్రతిబింబించే చిత్రాలను ఈ పురస్కారం గుర్తిస్తుంది. ఈ ఏడాది పోటీకి ఎంపికైన పది చిత్రాలు విభిన్న సాంస్కృతిక నేపథ్యాల నుండి కథలను ఒకచోట చేర్చి, మానవ సంబంధాలు, సామాజిక సవాళ్లు, ఉమ్మడి విలువలను ప్రతిబింబిస్తాయి.

NSD

CRICKET-INDIA-NZ TEST

భారత్ -న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ క్రికెట్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. న్యూజిలాండ్ జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 5 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసింది. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్ల నష్టానికి 720 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఇది భారత్ విదేశాలలో నమోదు చేసిన అత్యధిక టెస్ట్ స్కోరు కాగా, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది 18వ అత్యధిక ఇన్నింగ్స్ స్కోరుగా నమోదైంది. ఒకే ఇన్నింగ్స్‌లో టాప్ 5 బ్యాటర్లు 80, అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి జట్టుగా భారత్ నిలిచింది.

NSD

INDONESIA-FIRE

ఇండోనేషియా బాంటెన్ ప్రావిన్స్‌లోని ఒక కర్మాగారంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఇప్పటివరకు 24 మంది మరణించారు. సుమారు 30 మంది ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతదేహాలను గుర్తించేందుకు పోలీసులు DNA నమూనాలు, వ్యక్తిగత వస్తువులు, ఫోరెన్సిక్ బృందాలను ఉపయోగిస్తున్నారు. ఈ

ప్రక్రియకు రెండు నుంచి మూడు వారాలు పట్టే అవకాశం ఉండగా, అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

NSD

IMD WEATHER

రాబోయే ఐదు రోజుల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్ లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రేపటి వరకు తూర్పు ఉత్తరప్రదేశ్ లో అక్కడక్కడ నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. బిహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలో దట్టమైన పొగమంచు అలుముకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

GAURAV DP-I 23.11.2026

FUR REV DAY PM - NEPAL BILATERAL

Prime Minister Narendra Modi is holding bilateral talks with Nepal Prime Minister Balendra Shah at Hyderabad House in New Delhi. Both leaders will review the full range of India-Nepal relations and exchange views on regional and international issues of mutual interest. The two Prime Ministers will virtually inaugurate several completed initiatives apart from carrying out foundation stone laying ceremonies for some new projects. A number of forward-looking bilateral agreements in diverse areas are expected to be concluded and exchanged following the talks. The major outcomes are likely to be in the domains of development partnership, energy, hydropower, railways, connectivity, addressing climate change and disaster resilience, infrastructure, and technology.

He was accorded a ceremonial welcome at Rashtrapati Bhavan this morning. Prime Minister Narendra Modi welcomed him. The Nepal Prime Minister paid his respects to Mahatma Gandhi by laying wreath at Rajghat. He will call on President Droupadi Murmu later this afternoon. The visiting dignitary arrived in the national capital yesterday on a two day visit.

<><>ANUPAM/RISHU/1103 HRS

GAURAV DP-I 23.11.2026

PM-HPV VACCINE

Prime Minister Narendra Modi has commended all the stakeholders for their efforts in ensuring the administration of one crore HPV vaccine doses, covering nearly 87 percent of annual cohort of eligible girls. Sharing a social media post of Union Health Minister JP Nadda, Mr Modi said it is a significant milestone in the journey towards preventive healthcare. He said, every dose is a step towards protecting girls from cervical cancer and ensuring a healthier future for them.

<><>ANUPAM/RISHU/0956 HRS

SHUKLA MP-I 23.11.2026

IMD - WEATHER

India Meteorological Department (IMD) has forecast heavy rainfall in Tamil Nadu, Puducherry and Karaikal during the next five days. Met Department has predicted isolated to scattered rainfall in East Uttar Pradesh till tomorrow. Met Department has predicted thunderstorms accompanied with lightning and gusty winds in Andhra Pradesh and Andaman and Nicobar Islands today.

IMD said, Bihar, East Uttar Pradesh, Jharkhand, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha are likely to witness dense fog. National Capital is experiencing light haze and a winter chill during the morning hours.

ARZOO/0731

GAURAV MP-II

23.11.2026

CRICKET-INDIA-NZ TEST

In Mens cricket, first test between New Zealand and India ended in a draw. In reply to India's 720 for 9 in first innings, New Zealand made 239 for 5 in their second innings.

Earlier, the Visitors declared their first innings at a record 720 for 9, taking a huge lead of 352 runs over New Zealand's first-innings score of 368. India's total of 720 is their highest-ever Test score outside India and

the 18th-highest total in Test cricket history.

India also created two major records and became the first team to have their top five batters score 80 or more runs in the same innings. They also became the first team to build partnerships of 50 or more runs for each of the first seven wickets.

For Visitors, KL Rahul played a key role at the top of the order. He became the first Indian opener to score a Test century in all four SENA countries South Africa, England, New Zealand and Australia.

<<<>>> ANJALI/NET/1038 HRS

SHUKLA MP-I 23.11.2026

AMIT SHAH

Union Home Minister Amit Shah has said that the development of the Northeast and employment generation for young people remains a top priority for the Narendra Modi government. Launching four major development initiatives worth more than 5,610 crore rupees in Arunachal Pradesh, Mr Shah said the Centre is working to strengthen infrastructure and improve access to essential services in the region, especially in villages along the international border. Highlighting the Vibrant Villages Programme (VVP), he said the government has changed the perception of border settlements from the country's "last villages" to its "first villages", underscoring their strategic and developmental importance. Mr Shah noted that the programme was initially taken up in villages in Arunachal Pradesh along the China border. He said, Mobile Medical Units have also been deployed across 11 border districts, equipped with telemedicine facilities, AI-based portable tuberculosis screening, digital X-ray machines, ECG equipment and modern laboratories. Home Minister said the Northeast has witnessed significant improvements in connectivity over the past 12 years, with the region's state capitals now connected through rail and air services. He also highlighted the expansion of road, railway, air and waterways infrastructure. Calling for greater economic self-reliance in Arunachal Pradesh, the Home Minister urged the state to strengthen local production of milk, eggs, meat and fish.

The initiatives launched yesterday include Mission Shikshit Arunachal – Phase II, Chief Minister's Comprehensive State Power Development Programme, and Chief Minister's Comprehensive State Rural Road Development Programme. In addition, 199 projects under the Vibrant Villages Programme are being taken up across 11 border districts. Shah

also launched Mission SURAKSHA.

DD NEWS/0717

SHUKLA::ABHISHEK MP-I
23.11.2026
IFFI - GANDHI MEDAL

Ten films will compete for the prestigious ICFT-UNESCO Gandhi Medal at the International Film Festival of India (IFFI) in Goa this year. The award recognizes films that reflect Mahatma Gandhi's ideals of non-violence, tolerance, intercultural understanding and a culture of peace. The ten films selected for this year's competition bring together stories from diverse cultural backgrounds, highlighting human relationships, social challenges and shared values. More from our correspondent:

VISHNU/SAIRA/ALEX/GOA/MAIL/0656

SHUKLA DP-I 23.11.2026

PM - BIRLA

Prime Minister Narendra Modi has extended greetings and best wishes to the Lok Sabha Speaker, Om Birla on his birthday today. In a social media post, Mr Modi said that Mr Birla's kind-hearted nature and profound understanding of constitution are playing an important role in the effective functioning of the House. He said the Lok Sabha Speaker's firm commitment to upholding democratic values inspires everyone. The Prime Minister also wished him a long and healthy life.

Union Ministers Amit Shah, S Jaishankar, Manohar Lal, Pralhad Joshi, Kiren Rijiju and Arjun Ram Meghwal, and other political Leaders have also extended greetings to Mr Birla.

ARZOO/0905 HRS

GAURAV DP-II
23.11.2026

INDONESIA-FIRE

In Indonesia, 24 people have been reportedly killed in a major fire at

a confectionery factory in the Banten province. The fire broke out on Saturday afternoon. About 30 people are still missing as search operations continue. Police are using DNA samples, personal belongings, and forensic teams to identify remains, a process expected to take two to three weeks. Authorities were still investigating the cause of the fire.

<><>ANJALI/ANAND SAURABH/NET/1057 HRS

GIRIRAJ SINGH TEXTILE MARKET

Union Textiles Minister Giriraj Singh today said that the Centre aims to expand India's textile market to 350 billion dollars by 2030-31. To achieve this target, the government is taking steps to accelerate the growth of the textile sector and promote various segments, including handlooms, handicrafts and the textile industry.

Giriraj Singh chaired a review meeting with senior officials of various departments in Pune to assess the progress of the textile sector. The meeting reviewed the functioning of the handloom and handicrafts sectors, the Cotton Corporation of India (CCI), the Central Silk Board (CSB), the jute industry and state and regional textile departments. Discussions were also held on the current status, challenges and future plans of the sector.

The Minister said that Maharashtra, particularly Pune, is an important centre for the development of the textile industry. Although western Maharashtra has substantial cotton production, the number of textile manufacturing units in the region is comparatively low. He noted that handloom and handicraft activities are significant in the region and stressed the need to effectively utilise the available potential and opportunities.

INDIA - NEPAL TRAIN SERVICE

Prime Minister Narendra Modi and Prime Minister of Nepal Balendra Shah will jointly flag off the new weekly train service between Ayodhya in Uttar Pradesh and Janakpur Dham in Nepal through video conferencing from New Delhi today. The train service named Saryu- Kamla Express, introduced by Indian Railways, will establish an important rail link between two destinations deeply associated with the Ramayana tradition - Janakpur Dham, revered as the birthplace of Mata Sita, and Ayodhya, the birthplace of Lord Shri Ram. The initiative will provide passengers from both countries with improved access to these prominent religious and cultural centres

while reinforcing their shared civilizational heritage. Our correspondent reports that it is a major step of Indian Railways towards strengthening cross-border connectivity, religious tourism and India-Nepal Friendship.

NETHERLANDS FM VISIT

External Affairs Minister Dr S Jaishankar held talks with Minister of Foreign Affairs of the Netherlands, Tom Berendsen in New Delhi yesterday. In his opening remarks, Dr Jaishankar said that India and Netherlands had elevated ties to a Strategic Partnership and the roadmap forged by both countries allows the pathway to proceed forward. He said there is the larger context of this bilateral relationship with enormous progress in the last two years with the European Union. He added that the centrepiece of that is the free trade agreement, but also the security and defence partnership. He said India looks forward to the operationalization of the FTA. Both Ministers discussed the Ukraine conflict and the Black Sea situation, and the Gulf conflict and its implications. He stressed the importance of working together in areas like terrorism and climate change.

(S/B JAISHANKAR)

Mr Berendsen arrived in New Delhi yesterday on a two day visit to India. The Netherlands Foreign Affair Minister will also meet Union Minister Ashwini Vaishnaw today.